నాడు కన్న కలలన్నీ నిజమయ్యాయి

-ప్రజలను దోచుకున్న

కాంగ్రెస్, బీజేపీలు

-సిద్దిపేటకు రైలు

ట్రయల్ రన్

-సెల్ఫీ దిగిన

మంత్రి హరీష్‌రావు

2 లో

WDG4D 70345

మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం | 27 | ఆగస్టు | 2023 | పేజీలు : 9

ఊరంతా ఒకే దిక్కు

-గంపగుత్తగా

బిఆర్‌ఎస్‌కే

మద్ధతు

-మీ వెంటే

ఉంటామంటూ

మంత్రికి మాట

సిద్దిపేట రూరల్, ఆగస్టు 26, మనం న్యూస్ః ఎన్నికలొస్తే ప్రజల వద్దకు వెళ్లి రాజకీయ నాయకులు ఓట్లడగడం పరిపాటి. తామడిగినవన్నీ చేస్తున్న నాయకునికి ఈ సారి మేమంతా గంపగుత్తగా ఓట్లేస్తామంటూ సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ గ్రామం ముందుకొచ్చింది. జనాభాలో చిన్న గ్రామపంచాయతీ అయినా పెద్ద మనసును చాటుతూ గత ఎన్నికల్లో మాదిరిగానే మంత్రి హరీష్‌రావుకే మా మద్ధతు అంటూ మరోసారి నియోజకవర్గంలోనే తొలిసారిగా రాంపూర్ గ్రామం మంత్రి హరీష్‌రావుకు అండగా నిలిచింది. డబుల్ హ్యాట్రిక్ విజయాలతో రికార్డు మెజార్టీని సొంతం చేసుకున్న మంత్రి హరీష్‌రావుకు గత ఎన్నికల్లోనూ రాంపూర్‌గ్రామమే మొదటి ఏకగ్రీవ తీర్మానం అందించింది. మొన్నటికి మొన్న సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల లిస్టును ప్రకటించగా ఏడవ సారి సిద్దిపేట నుండి హరీష్‌రావుకు అవకాశం దక్కడంతో జాబితా విడుదల అనంతరం తొలిసారిగా సిద్దిపేటకు వచ్చిన హరీష్‌రావుకు మరోమారు ఆ గ్రామమంతా గంపగుత్తగా మీకే ఓట్లేస్తామంటూ కులాలకతీతంగా ఏకగ్రీవ తీర్మానాలు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు గ్రామం చిన్నదైనా పెద్ద మనసు చాటుకుంటూ రాంపూర్ ప్రత్యేకతను చాటుకుందని, మీ అభిమానాన్ని

మిగతా 2లో..



డ్రోన్ షోకు అంతా సిద్ధం

-విజయవంతమైన ట్రయల్ రన్

-సిద్దిపేటలో మరో అద్భుతం ఆవిష్కృతం

-మహానగరాల సరసన సిద్దిపేట

సిద్దిపేట, ఆగస్టు 26, మనం న్యూస్ ప్రతినిధిః సాయంకాల సమయాన రంగురంగుల దీప కాంతులతో సిద్దిపేట ప్రజలను డ్రోన్ షోతో అలరించనుంది. మహానగరాలలో జరిగే డ్రోన్ షో నేడు సాయంత్రం 6 గంటలకు కోమటి చెరువుపై జరగనున్నది. 450 డ్రోన్‌లతో శనివారం ట్రయల్ రన్ నిర్వహించారు. ఇప్పటికే సిద్దిపేట అన్ని రంగాలలో అభివృద్ధి పథాన ముందుకు సాగుతూ రాష్టానికే ఐకాన్‌గా మారి నేడు డ్రోన్ షోతో మరో అద్భుతాన్ని ఆవిష్కరించనుంది. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేట కోమటి చెరువుపై డ్రోన్ షో నిర్వహించనున్నారు.



ఆకుపచ్చ సిద్దిపేటను కొనసాగిద్దాం

త్వరలోనే దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ

తెలంగాణకు హరితహారం చరిత్రకెక్కనుంది

దివ్యాంగులకు అత్యధిక పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

5 లో

నాడు కన్న కలలన్నీ నిజమయ్యాయి



సిద్దిపేట, ఆగస్టు 26, మనం న్యూస్ ప్రతినిధిః ఉమ్మడి రాష్ట్రంలో కన్న కలలన్నీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమయ్యాయని మంత్రి హరీష్‌రావు అన్నారు. గోదావరి జలాలు, రైలు కూత, విద్యాలయాలు, మెరుగైన వైద్యం అన్నీ సమకూరాయన్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా సిద్దిపేటకు రైలు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు బిసిలకు రుణాలు ఇవ్వాలంటే బ్యాంకుల చుట్టూ తిప్పేదని, నేడు సీఎం కేసీఆర్ మంచి మనసుతో ఇంటి వద్దకే బిసి బంధు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపిలు ఎప్పుడూ ప్రజలను దోచుకునే రాబంధులుగానే మారాయని, పేద ప్రజలకు సంపదను పంచిపెట్టే ప్రజాబంధు, ఆత్మబంధు, బిఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద అర్హులైన 80 మంది లబ్ధిదారులకు రుణమంజూరు పత్రాలు, బిసి కార్పొరేషన్ కింద అర్హులైన 276 మంది లబ్ధిదారులకు రూ. 1 లక్ష గ్రాంట్ రూపేనా చెక్కులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పేరిట మన బిసి బంధునే నకలు కొట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధును ఇచ్చి చరిత్రకు తెరలేపారన్నారు. రుణసదుపాయం పొందిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చెట్లే మనిషికి జీవనాధారం

సర్పంచ్ కప్పర భాను ప్రకాష్‌రావు

జగదేవ్‌పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ః చెట్లే మనిషికి జీవనాధారమని తీగుల్ గ్రామ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్‌రావు అన్నారు. మండలంలోని తీగుల్ గ్రామంలో హరితహారంలో భాగంగా గ్రామ శివారులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో 860 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌గోపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.జ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

జగదేవ్‌పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ః సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన నారా వేణుగోపాల్‌కు రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎంతో మంది పేదలు కార్పోరేట్ వైద్యం పొందుతున్నారన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు చాలా వరకు ఆర్ధికంగా చేయూత అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా ఒకే దిక్కు

మొదటి పేజీ తరువాయి..

ఎప్పటికీ మర్చిపోలేనని, ఐదేళ్లు మీకు ఏ కష్టం ఉన్నా అండగా ఉంటామంటూ మాటిచ్చారు. మీరు చూపిస్తున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సిద్దిపేట పేరును అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతూ వస్తున్నానని, మీ మాటే నా మాటగా ఇకముందు ఉంటానన్నారు. మీ ప్రేమ గుండెల్లో పెట్టుకుంటానని, కాళేశ్వరం నీళ్లతో మొన్నటి యాసంగిలో గ్రామంలో 18 లారీల ధాన్యం వచ్చిందని, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపిలు ఎందుకు ఈ పనులు చేయలేకపోయాయన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ దొంగరాత్రి కరెంటుతో రైతులు దుఃఖాన్ని వెల్లదీసారని, ఇది చాలదన్నట్లు 24 గంటల ఉచిత విద్యుత్‌ను బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుంటే మూడు గంటల కరెంటు చాలంటూ మాట్లాడుతున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర ఆర్థిక వెసులుబాటుకు అనుగుణంగా సంక్షేమ పథకాల పెంపును చేస్తున్నామన్నారు. పెన్షన్‌లు 2016లు చేయడం, కళ్యాణలక్ష్మిని రూ.1 లక్ష 16 వేలకు పెంచడం, రైతుబంధుకు గతంలో కంటే వేయి కలిపి ఎకరాకు రూ.5 వేలు ఇస్తున్నామని, కాలంతో పని లేకుండా ఎండాకాలంలోనూ కాళేశ్వరం నీళ్లతో చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పుట్లకొద్దీ వడ్లు పండించడంలో పోటీ పడుతుంటే కాంగ్రెస్, బీజేపిలు మాత్రం కేసీఆర్‌ను తిట్లు తిట్టడంలో పోటీ పడుతున్నాయన్నారు. మీరేదడిగినా కాదననని, రోడ్డు విస్తరణ, హనుమాన్ దేవాలయ నిర్మాణం, పోచమ్మ గుడికి వెళ్లేందుకు తోవ, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, శుభాకార్యాలు చేసుకునేందుకు మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించి ఇస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి, ఉప సర్పంచ్ విఠల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం

కిషన్, సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి, రైతు సమన్వయ సమతి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌వర్మ, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-ఘన స్వాగతం

ఏడవసారి అభ్యర్థిగా ప్రకటన అనంతరం తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన హరీష్‌రావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో, బాణాసంచాల మోతలతో, పూల వర్షంతో మంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం పలికారు.

విపత్తులపై సెయింట్ పీటర్ స్కూల్‌లో అవగాహన

సంగారెడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః వరదలు, విపత్తుల సమయంలో మనల్ని మనం రక్షించుకోవడానికి, ఇంట్లోని వస్తువులను ప్రాణాలను కాపాడుకునే విధానాన్ని సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ పీటర్ పాఠశాలలో శనివారం జాతీయ విపత్తు సంస్థ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఎన్‌డిఆర్ఎఫ్ వారు పిల్లలకు అవగాహన కల్పించారు. ఇంట్లో ఉండే వాటర్ బాటిళ్లు, నీటి క్యాన్‌లు, ఎండిన కొబ్బరికాయలు, నూనె డబ్బాలు తాళ్లతో కట్టి కాపాడుకోవచ్చని సూచించారు. ఎముకలు విరిగినపుడు చేసే ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. గుండెపోటుతో స్పృహలేని వారికి సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించుకోవచ్చని మాక్ డెమో ద్వారా సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ సదస్సులో పాఠశాల చైర్మన్ ఆంటోనిరెడ్డి, కరస్పాండెంట్ రవి కుమార్, ప్రిన్సిపల్ మహేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

జగదేవ్‌పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం దళితులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అమలు చేస్తున్న దళితబంధు పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగదేవ్‌పూర్ మండలంలోని ఎల్లాయిగూడ గ్రామంలో ఎల్లాయిగూడ గ్రామ సర్పంచ్ సున్నం రాములు, ఉప సర్పంచ్ సున్నం సురేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొంతం బాల్‌నర్సింలు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విడతల వారీగా దళితబంధు ప్రతి ఒక్కరికి వస్తున్న సందర్భంగా గ్రామంలోని దళితులంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటామన్నారు. గ్రామంలో దళితులకు దళితబంధు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు నిజమైన సంపద పచ్చని చెట్లు

ఎంపిడిఓ జగదీశ్వర చారి

పాపన్నపేట, ఆగస్టు 26, మనం న్యూస్ః భావితరాలకు నిజమైన సంపద పచ్చని చెట్లని పాపన్నపేట ఎంపిడిఓ జగదీశ్వర చారి అన్నారు. స్వతంత్ర భారత్ వజ్రోత్సవ ముగింపు ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ చెట్లు భావి తరాలకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయన్నారు. భావితరాలకు మనం ఇచ్చే నిజమైన సంపద చెట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఘనంగా శ్రీ అపరాజిత విద్యా మహోత్సవం

సంగారెడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామంలో శనివారం శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో శ్రీ అపరాజిత విద్యా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్ హాజరయ్యారు. విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డా. మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో విద్యా మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన చింతా ప్రభాకర్‌ను పీఠం మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అపరాజిత విద్యా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయనను అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి ప్రజారంజకమైన పరిపాలన అందించేందుకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, మనోవాంఛ ఫల సిద్ధిరస్తు అంటూ ఆశీర్వదించారు. ఈసందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఎంతో విశిష్టమైన ఈ భగవత్ కార్యక్రమంలో తాను పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. శ్రీ మహామేరు పంచముఖ ఉమామహేశ్వర ఆలయ నిర్మాణానికి మంత్రి హరీష్‌రావు తన సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, త్వరలో మంత్రిని కలిసేందుకు మహేశ్వర శర్మ వెంట వస్తానని ఆయన తెలిపారు.

పగటి వేషగాళ్ల మాటలు నమ్మితే మోసపోతారు

-అధికారం కోసమే ప్రతిపక్షాలు పగటి వేషాలు

-ప్రజలు అభివృద్ధికే పట్టం కడుతారు

-కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటిన

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, ఆగస్టు 26, మనం న్యూస్ః ఎన్నికలు రాగానే ప్రతిపక్ష పార్టీలు పగటి వేషగాళ్ల మాదిరిగా ప్రజల ముందుకు వస్తారని, పూటకో మాట, రోజుకో వేషం మారుస్తూ మాయమాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు వింటే ప్రజలు మోసపోతారని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి మంల కేంద్రంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కేజీబివి పాఠశాల ఆవరణలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ఉత్సవాల ముగింపు సందర్భంగా మొక్కలు నాటి, బెజ్జంకి మినీ స్టేడియం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నలభై ఏళ్ల కాలంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులు నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కేవలం తొమ్మిదేళ్లలోనే సీఎం కేసీఆర్ సాధ్యం చేసి చూపారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని, ప్రతిపక్షాలు దీన్ని చూసి ఓర్వలేక రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. గత కాంగ్రెస్ పాలనలో రైతులు నీళ్లు లేక, సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోవడంతో పెట్టిన పెట్టుబడులు నష్టపోయి, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. దళితబంధు ద్వారా రూ. 10 లక్షల సాయం అందిస్తున్నామని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 3 లక్షల సాయం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో వికలాంగులకు అండగా ఉండాలనే లక్ష్యంతో రూ. 3016లు ఉన్న పెన్షన్‌ను రూ. 4016వేలకు పెంచారన్నారు. ప్రజలు మాయమాటలు చెప్పే ప్రతిపక్షాలను కాకుండా అభివృద్ధి చేసే బిఆర్ఎస్‌నే ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల లక్ష్మణ జెడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి గుబిరె శారద మల్లేశం, ఏఎంసి ఛైర్మన్ కచ్చు చంద్రకళ రాజయ్య, ఎంపిడిఓ దమ్మని రాము, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్త, ఉప సర్పంచ్ బండి వేణు, వార్డు సభ్యులు, మండల అధికార ప్రతినిధి బోనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన గంజాయి మొక్కలు..కేసు నమోదు

అక్కనపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ తాండ్ర వివేక్

అక్కనపేట,ఆగస్టు 26,(మనం న్యూస్)ః గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని అంతకపేట గ్రామంలో చోటు చేసుకుంది. అక్కనపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ తాండ్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం అక్కనపేట మండలంలోని అంతకపేట గ్రామంలో యాళ్ల రమేశ్ అనే వ్యక్తి ఇంటి దగ్గరలోని వీధి రోడ్డు పక్కన నాలుగు గంజాయి మొక్కలు ఉన్నాయన్న సమాచారంతో తహసీల్దార్ సంజీవ్‌కుమార్‌తో కలిసి అక్కడి వెళ్లడం జరిగిందన్నారు. వెంటనే తహసీల్దార్ పంచనామ నిర్వహించగా వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ.వివేక్ తెలిపారు. అట్టి మొక్కలు ఎవరైనా పెట్టినరా లేక ప్రకృతి సిద్ధంగా పెరిగినయా అనే కోణంలో దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. సంఘటన స్థలాన్ని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్ పరిశీలించారు.

గురుకుల కళాశాలలో 28న స్పాట్ అడ్మిషన్‌లు

కొండపాక, ఆగస్టు 26, మనం న్యూస్ః దుద్దెడ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎంపిసి గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 28న స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి. శశిధర్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు పదవ తరగతి మెమో, కుల, ఆదాయ ధృవపత్రాలతో ఈనెల 28న దుద్దెడ గురుకుల కళాశాలలో సంప్రదించాలన్నారు.

మీ సేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

కొండపాక, ఆగస్టు 26, మనం న్యూస్ః కొండపాక మండల మీ సేవ కేంద్రాల నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొండపాక మండల తహసీల్దార్ చల్లా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నాటికి మీ సేవ ట్రాన్సాక్షన్‌లు రూ. 10 కోట్లు దాటాయని, మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండాపోయిందని వాపోయారు. మీ సేవ కేంద్రం నలుగురికి జీవనోపాధి కలిగి ఉండేదని, నేడు అదే మీ సేవతో నిర్వహణ గగనంగా మారిందని 2010లో ఉన్న సర్వీస్‌లను పహాని, అడంగల్ పత్రాలు, 1బి అనేక సర్వీసులను పునరుద్ధరించాలని, మీసేవ సెంటర్లు ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు కమీషన్‌లను ఒక్కసారి కూడా పెంచలేదని ప్రస్తుత కాలానుగుణంగా అన్ని ధరలు పెరిగాయని, కమీషన్‌లు మాత్రం ప్రభుత్వం పెంచలేదన్నారు. కావున ప్రభుత్వం మీ సేవ కమీషన్లు పెంచాలని, ధరణికి సంబంధించిన సర్వీసులు అన్నీ మీసేవ లాగిన్‌లోనే ఉండాలని, మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డులు ప్రతి సంవత్సరం మీసేవ రెన్యువల్ ఫీజు రద్దు చేయాలని, స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో ఐటి రంగం పురోగతి సాధించి దేశంలోనే సాంకేతిక రంగంలో నెంబర్ వన్‌గా నిలిచిందని, తెలంగాణ దేశంలో సాంకేతిక సర్వీసులలో పురోగతి సాధించడంలో మీసేవ సెంటర్లు ఎంతగానో కృషి చేశాన్నారు. నేడు దీనావస్థ స్థితిలో, దుర్భరమైన జీవనంలో మీసేవ నిర్వాహకులు బ్రతుకును ఈడుస్తున్నారని, కావున ప్రభుత్వం కమీషన్‌లు పెంచి తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు మారబోయిన అనిల్, ఏలూరి నరేష్‌రెడ్డి, కుమార్, గజబీంకార్ శ్యామల్, కాటా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

జేఏసి ఛైర్మన్ రామగల్ల పరమేశ్వర్

చేర్యాల, ఆగస్టు 26, మనం న్యూస్ః ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకుండా చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జేఏసి ఛైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. శనివారం వాసవి గార్డెన్‌లో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చేర్యాల ప్రాంత ఉనికి కోసం, అస్తిత్వం కోసం ఈ ప్రాంత గౌరవాన్ని కాపాడుకోవడానికి రెవెన్యూడివిజన్ సాధన కోసం జరిగే పోరాటాన్ని చేర్యాల ప్రాంత ఆత్మగౌరవ పోరాటంగా గుర్తించి ప్రభుత్వం చేర్యాల రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉద్యమం తీవ్ర రూపం దాల్చకముందే తక్షణమే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ మెదక్ పట్టణ పర్యటన సందర్భంగా మెదక్, సంగారెడ్డి జిల్లాలకు కూతవేటు దూరంలో ఉన్న రామాయంపేట, పటాన్‌చెరు ప్రాంతాలను డివిజన్‌గా ప్రకటించారని రెవెన్యూ డివిజన్ కేంద్రానికి 50 కి.మీ.ల దూరంలో ఉండి ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాలను ఎందుకు రెన్యూ డివిజన్‌గా ప్రకటించడం లేదో తెలియడం లేదన్నారు. ఈ అంశంపై సెప్టెంబర్ 2న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసి నాయకులు పూర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, ఆది శ్రీనివాస్, అందె అశోక్, కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్‌రెడ్డి, దాసరి కళావతి, తాడెం ప్రశాంత్, గద్దల మహేందర్, బుట్టి బిక్షపతి, మిట్టపలి నారాయణరెడ్డి, కురారం బాలనర్సయ్య, పబ్బోజు రాములు చారి, గూడ రాజిరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

అందమైన చేతి రాతతో బంగారు భవిష్యత్తు

చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్



మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః అందమైన చేతిరాత విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని జాతీయ చేతిరాత నిపుణులు హైమద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాసులాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ చేతిరాతపై అవగాహన కలిచారు. చేతిరాత అందంగా వచ్చేలా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. కష్టపడితే అందమైన చేతిరాత అందరికీ సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో రాయడం, చదవడం ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో మానసిక ఉత్తేజాన్ని పెంచడానికి చేతిరాత ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు దాతల సహకారంతో ఉచితంగా హ్యాండ్ రైటింగ్ బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ తుమ్మల బాల్‌రాజుతోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆకుపచ్చ తెలంగాణ కావాలి

పిల్లల్ని పెంచినట్టే మొక్కల్ని పెంచాలి

ప్రతి మండలంలో ఐదు వేల మొక్కలు నాటాలి

స్టీలు బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

ఎంపీగా పొన్నం ఏమి చేసాడో చెప్పాలి

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,ఆగస్టు 26,(మనం న్యూస్)ః ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్ట పై హరితహరం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటి వృక్షార్చన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్కుమార్ మొక్కలను నాటారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హరితహరం కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం అన్నారు. తెలంగాణలో ''హరితహరం'' నేడు దేశానికి ఒక రోల్ మోడల్ అయ్యిందన్నారు. పర్యావరణ హితానికే తెలంగాణకు హరితహరం కార్యక్రమం అన్నారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఈ పథకం దేశంలో మరెక్కడ లేదన్నారు. అడవుల్లో ఉండే కోతులు తిరిగి పోవడానికి, కానరాకుండా పోతున్న వానలు వాపస్ రావడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. హరితహరం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి మీద పెరుగుతున్న జనాభా, ఉన్న సహజవనరుల వినియోగం వల్ల వాతావరణ సమతౌల్యం దెబ్బతిన్నదన్నారు. అడవుల్లో ఉండాల్సిన జంతువులు అంతరించిపోయి జీవవైవిధ్యం దెబ్బతినే దుస్థితి వచ్చిందన్నారు. వానలు సకాలంలో పడకపోవడంతో పాటు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. వీటన్నిటి నుంచి మనల్ని కాపాడే అడవులు అంతరించిపోవడం మన స్వయంకృతాపరాధం అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహరం అద్భుత కార్యక్రమం అని దీనిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలన్నారు. ప్రతి మండలంలో ఐదు వేల మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్లు భాగ్యరెడ్డి, వాల సుప్రజ, పున్న లావణ్య, కోమటి స్వర్ణలత, కొంకటి నళినిదేవి, బొజ్జ హరీశ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకటరాంరెడ్డి, నాయకులు ఆయూబ్, పట్టణ అధ్యక్షుడు అన్వర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

స్టీలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

స్టీలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పేదరికి నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమాఖ్య వారి స్టీలు బ్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ స్టీలు బ్యాంకు సేవలను సద్వినియోగపరుచుకోవలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. మున్సిపాలిటీ చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు
నాటే కార్యక్రమానికి విచ్చేస్తున్న
గౌ॥శ్రీ వొడితల సతీష్ కుమార్ గారికి
స్వాగతం సుస్వాగతం

ఎంపీగా పొన్నం ఏమి చేసాడో చెప్పాలి

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ తాను ఎంపీగా ఉన్నప్పుడు ఏమి అభివృద్ధి చెసాడో చెప్పాలంటూ ఎమ్మెల్యే సతీశ్కుమార్ డిమాండ్ చేసారు. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం హుస్నాబాద్ అభివృద్ధిలో వెనుకబడిందని మాట్లాడటం సరికాదన్నారు. నోటికి ఏదీ వస్తే అది మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎంపీగా ఉన్న ఐదేండ్ల కాలంలో పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ అభివృద్ధికి ఏమి చేసాడో చెప్తే, నేను తొమ్మిదేండ్ల కాలంలో హుస్నాబాద్ అభివృద్ధికి ఏం చేసానో చెప్తాను అన్నారు. ఏడి పడితే అది మాట్లాడి ఉన్న గౌరవాన్ని పోగొట్టుకోవద్దన్నారు. మరోసారి పొన్నం ఇదే దృక్పథంతో మాట్లాడితే నేను కూడా అదే దృక్పథంతో మాట్లాడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



చట్టాల పై అవగాహన కోసమే న్యాయ సదస్సులు

- రాజీకి ముందుకు వస్తే తుది తీర్పునిస్తాం

- జూనియర్ సివిల్ జడ్జీ శివరంజనీ

మండల న్యాయ సేవాధికారి సంస్థ
జూనియర్ సివిల్
హుస్నాబాద్

హుస్నాబాద్,ఆగస్టు 26,(మనం న్యూస్)ః ప్రజలకు చట్టాల పై అవగాహన తేవడానికి న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని జూనియర్ సివిల్ జడ్జీ శివరంజనీ అన్నారు. అక్కనపేట మండలంలోని జనగామ గ్రామంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆమె చట్టాల పై వివరించారు. ఈ సందర్భంగా జడ్జీ శివరంజనీ మాట్లాడుతూ చట్టాల పై న్యాయ విజ్ఞాన సదస్సులతో పాటు చట్టాల పై అవగాహన కల్పించడానికి కార్యక్రమాలతో నేరుగా ప్రజల వద్దకు వస్తున్నామన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని, కోర్టులో కేసుల పై కొట్లాడలేని వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. చట్టాల గురించి తెలియకపోవడం వల్లే ప్రజలు నేరాలకు పాల్పడుతున్నారని, క్రయ విక్రయాలు, లావాదేవీలలో మోసాలకు గురువుతున్నారని, వివాదాలలో ఇరుక్కుని ఆస్తుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అందుకే గ్రామాలలో న్యాయ సలహాలు అందించడానికి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. లోక్ అదాలత్, మెగా లోక్ అదాలత్ల ద్వారా రాజీకి వీలున్న క్రిమినల్ కేసులతో పాటు అన్ని సివిల్ కేసులను వాయిదాలతో నిమిత్తం లేకుండా ఇరువర్గాలు రాజీకి ముందుకు వస్తే వాటి పై తుది తీర్పునిస్తామని, దీని పై తిరిగి అప్పీలుకు ఆస్కారం ఉండదని, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఉభయాలు కేసులో విజయం సాధిస్తారని, కేసుల సంఖ్య తగ్గి ప్రభుత్వం పై భారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తుల మానస, అక్కనపేట సబ్ఇన్స్పెక్టర్ తాండ్ర వివేక్, న్యాయవాదులు, ప్రజలు, తదితరులున్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం అందించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల స్వామి

మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి నెలకు రూ. 18 వేలు వేతనం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. శనివారం మిరుదొడ్డి, అక్బర్పేట భూంపల్లి మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరసన చేపట్టి ఆశా వర్కర్లతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో అనేక సంవత్సరాలుగా కార్యకర్తలు పని చేస్తున్నా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వీరికి కేవలం రూ. 7 వేల నుండి రూ. 9 వేలు మాత్రమే జీతం ఉన్నందున వారి కుటుంబాన్ని నడుపుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల ఆరోగ్యానికి కూడా ప్రభుత్వం ప్రమాదబీమా, ఆరోగ్యబీమా వంటివి అందించాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెతోపాటు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్లు ఎల్లయ్య, అంజయ్య, బాలమణి, లక్ష్మి, సుజాత, మహాలతి, రమణ, కవిత, వీరమణితోపాటు తదితరుల ఉన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆరోగ్య మిత్ర తలారి మహిపాల్

మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ఆయుష్మాన్ భారత్తోపాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేయడం జరిగిందని ఆరోగ్య మిత్ర తలారి మహిపాల్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల చెప్యాల పరిధి సాంఘిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ధనలక్ష్మితోపాటు ఉపాధ్యాయులకు ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించే వైద్య సేవల గురించి తెలిపారు. ఇలాంటి పథకాలు విద్యార్థులకు తెలియజేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చందాపూర్ సంపదనవాల్లో వన మహోత్సవం

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

తొగుట, ఆగస్టు 26, మనం న్యూస్ః దేశ స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా చందాపూర్ గ్రామ సమీపంలోని మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్ శివారులోని సంపద వనాల్లో శనివారం సర్పంచ్ బొడ్డు నర్సింలు అధ్యక్షతన వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్‌లతో కలిసి వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తెలంగాణ ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపడుతుందన్నారు. చెట్లు నాటడం ద్వారా కాలుష్యం తగ్గడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కంకణాల నరసింహులు, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ హరికృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కలీమొద్దీన్, మాజీ పిఏసిఎస వైస్ ఛైర్మన్ చిలువేరి మల్రాఎడ్డి, మైపాల్‌రెడ్డి, మల్లన్న సాగర్ డిఈఈ, ఎంపిఓ చందన, ఏపిఎం మగ్దుం అలీ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక ప్రక్రియ

తహసీల్దార్ గోవర్ధన్

మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గోవర్ధన్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోన పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద బిఎల్‌ఓలు చేస్తున్న ఓటరు నమోదు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని బూత్‌లలో ఈనెలలో రెండు రోజులు, వచ్చే నెలలో రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, జాబితాలో పేరు ఉండి తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవాలని సూచించారు. ఓటరు లిస్టులో తమ పేరు ఉందో లేదో చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంగన్‌వాడి టీచర్లు ఓటరు లిస్టును సక్రమంగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

ఆకుపచ్చ సిద్దిపేటను కొనసాగిద్దాం

సిద్దిపేట, ఆగస్టు 26, మనం న్యూస్ ప్రతినిధిః ప్రజాభాగస్వామ్యంతో సిద్దిపేటను ఆకుపచ్చగా మార్చుకున్నామని, దాన్ని అలాగే కొనసాగిద్దామని మంత్రి హరీష్‌రావు అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ఒకేరోజు కోటి మొక్కలు నాటే వృక్షార్చన కార్యక్రమాన్ని శనివారం రంగనాయక సాగర్ తేజోవనంలో జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 30 వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు హరితహారం ద్వారా 273.33 కోట్ల మొక్కలు నాటి దేశంలోనే అత్యధిక మొక్కలు నాటిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డులకెక్కిందని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందన్నారు. బ్రెజిల్, చైనా తర్వాత తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అతిపెద్ద మానవ ప్రయత్నంగా తెలంగాణ హరితహారం చరిత్రకెక్కిందన్నారు. ఊర్లల్లో కోతులు తిరగొద్దంటే అడవులను పెంచాలన్నారు. అన్నింటా ఆదర్శంగా నిలిచినట్లే హరితహారం కార్యక్రమాన్ని కూడా కొనసాగిద్దామని, ఎక్కడ మొక్క పడిపోయినా దానిని సరి చేయాలని విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో 760 మొక్కలను, మున్సిపాలిటీలో 30 వేల మొక్కలు నాటుతున్నామన్నారు. గతంలో నాటిన మొక్కలను 80 నుండి 90 శాతం వరకు బ్రతికించుకున్నామన్నారు. అనంతరం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో టిటిసి భవన్‌లో ఉచిత ఉపకరణాల పంపిణీకి హాజరై 233 మంది దివ్యాంగులకు రూ. 17 లక్షల విలువైన ఉపకరణాలు ఉచితంగా అందజేశారు. దేశంలోనే అత్యధికంగా దివ్యాంగులకు రూ. 4016 వేలు పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వేయి రూపాలకు మించి పింఛన్ ఇవ్వడం లేదన్నారు. భవిష్యత్తులో కూడా డివిజన్‌ల వారీగా ఉపకరణాలు అందిస్తామన్నారు. సిద్దిపేటలో భవిత సెంటర్, సైకోవేటర్ పార్కు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

పురపాలక సం, సిద్దిపేట
తెలంగాణ

ఎంపికి శుభాకాంక్షలు తెలిపిన

బిఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి దుబ్బాక శాసన సభ్యునిగా టికెట్ ఇవ్వడం పట్ల తెరాస సీనియర్ నాయకులు బండి రాజు, పండరి రాజలక్ష్మణ్ శనివారం హైదరాబాద్‌లోని ఎంపి కార్యాలయంలో ఎంపిని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బండి రాజు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో తెరాస అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి లక్షమెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో దుబ్బాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందనుందన్నారు. గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు.

రాజకీయ రిజర్వేషన్‌లు జనాభా ప్రాతిపదికన కేటాయించాలి

గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రావుల రాజుగౌడ్

చేర్యాల, ఆగస్టు 26, మనం న్యూస్ః వెనుకబడిన తరగతుల వారు రాజ్యాధికారం దిశగా చట్ట సభలో రిజర్వేషన్‌లపై ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు రావుల రాజు గౌడ్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు కూడా బిసి సంఘాలతో కలిసి సమైక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనాభాలో 80 శాతం ఉన్న బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్‌లు కల్పింకుండా 1.2 శాతం ఉన్న అగ్రవర్ణ కులాల నాయకులు ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీలకు రాజ్యాధికారం రాకుండా అణిచివేస్తున్నారన్నారు. రాజకీయ రిజర్వేషన్‌లు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని, బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హరిత తెలంగాణ మనందరి లక్ష్యం

దౌల్తాబాద్, ఆగస్టు 26, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాగత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి ఒకే రోజు కోటి మొక్కలు నాటాలని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల కేంద్రంలో మల్లన్న ఆలయం వద్ద జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి ఛైర్మన్ ఇప్ప లక్ష్మిలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు హరితహారంలో భాగంగా మొక్కలు నాటి రాష్ట్రాన్ని హరిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేష్, ఈఓపిఆర్‌డి గఫర్ ఖాదిర్, సర్పంచ్ యాదగిరి, రైతు సంరక్షణ సమితి అధ్యక్షులు ఇప్ప దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే విజయం మనదే

-బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

-మహారాష్ట్ర బీజేపి ఎమ్మెల్యే పంకజ్ రాజేష్

కొండపాక, ఆగస్టు 26, మనం న్యూస్ః కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే విజయం మనదేనని మహారాష్ట్ర బీజేపి ఎమ్మెల్యే పంకజ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడలోని ఒక ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపి పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకురావాలన్నారు. పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. అంతకుముందు అంకిరెడ్డిపల్లి గ్రామంలోని ఛత్రపతి శివాజీ విగ్రహానినికి వార్ధా ఎంపి పంకజ్ రాజేష్ పూలమాలలు వేసి ఆరె కులస్తులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీజేపి కౌన్సిల్ మెంబర్లు ఎల్లు రామ్‌రెడ్డి, దారం గురువారెడ్డి, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నలగామ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్, కొండపాక మండల అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధునాతన హంగులతో త్రీ టౌన్ నిర్మాణం

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 26, మనం న్యూస్ః సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని అత్యాధునిక హంగులతో, నూతన సాంకేతికతతో నిర్మించనున్నట్లు మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి సమీపంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 4.44 కోట్లు మంజూరు చేసిందన్నారు. నూతన హంగులతో 10,700 చదరపు అడుగుల సువిశాల ప్రాంగణంలో పోలీస్ స్టేషన్ రెండు ఫ్లోర్లతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఇన్‌స్పెక్టర్ ఛాంబర్, ఎస్ఐల కు ప్రత్యేక ఛాంబర్‌లు, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లకు ప్రత్యేక టేబుళ్లు, కౌంటర్ లు, రైటర్ రూమ్, రిసెప్షన్, రికార్డ్ రూమ్, జిమ్, డైనింగ్ హాల్, ఉమెన్ రెస్ట్ రూమ్, పోలీస్ సిబ్బంది పై పోర్షన్‌లో రెస్ట్ రూమ్‌లు నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మినీ మీటింగ్ హాల్, డైనింగ్ హాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. పనులు త్వరగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌ఎరడ్డి, అడిషనల్ డిసిపి అందె శ్రీనివాస్‌రావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ఏసిపి సురేందర్‌రెడ్డి, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ భాను ప్రకాష్, ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, రాజారాం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి సభను విజయవంతం చేద్దాం

మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి

దౌల్తాబాద్, ఆగస్టు 26, మనం న్యూస్ః నేడు జరగబోయే ముత్యంరెడ్డి ఆశయ సాధనకై దుబ్బాక నియోజకవర్గ ఆత్మ గౌరవ యాత్ర వంద రోజు పూర్తి చేసుకున్నందుకు ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో జరిగే సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి కోరారు. ఈ సభకు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, స్వామి, శ్రీను, భాను తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల నిరసన

దౌల్తాబాద్, ఆగస్టు 26, మనం న్యూస్ః ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో దౌల్తాబాద్ ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి ఎంఆర్ఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బాలమణి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని, 32 రకాల రిజిష్టర్లను ప్రభుత్వమే పంపిణీ చేయాలని, టిబి, లెప్రసీ, కంటి వెలుగుకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు సంబంధం లేని అదనపు పనులు రద్దు చేసి జాబ్‌చార్ట్ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, కౌసల్య, రజిత, కనకలక్ష్మి, రేణుక, రాజేశ్వరి, స్వప్న, మాధవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నేటి ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలి

దౌల్తాబాద్, ఆగస్టు 26, మనం న్యూస్ః నేడు కాంగ్రెస్ పార్టీ ఆత్మగౌరవ యాత్ర వంద రోజుల కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజవంతం చేయాలని దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన కాంగ్రెస్ ఆత్మ గౌరవ యాత్ర నేటికి వంద రోజులు కావస్తుందని, ఈ యాత్రకు ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

కోటి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 26, మనం న్యూస్ః మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సిద్దిపేట అర్బన్ మండల ప్రజాప్రతినిధులు అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, ఎన్సాన్‌పల్లి, పొన్నాల గ్రామాల్లో శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడంలో ప్రతి ఒక్కరు తగిన శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సవిత ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి అల్లం ఎల్లం, ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు జయశ్రీ రమేష్, తన్నీరు రేణుక శ్రీనివాస్, రవిందర్ గౌడ్, ఎంపిటిసి నాగుల స్రవంతి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిసిసిబి ఛైర్మన్ దేవేందర్‌రెడ్డికి మాతృ వియోగం

కొండపాక, ఆగస్టు 26, మనం న్యూస్ః ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి తల్లి చిట్టి లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆమె మృతి చెందడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు కొండపాకలోని ఆమె స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి సం దర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కాగా అంత్యక్రి యలు నేడు కొండపాకలో జరగనున్నాయి.

టిఎస్ఆర్‌టిసి గమ్యం యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్

దౌల్తాబాద్, ఆగస్టు 26, మనం న్యూస్ః ప్రజలు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకునేందుకు సులభ పద్ధతిలో ఉండేలా రూపొందించిన టిఎస్ఆర్టీసి గమ్యం యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ రహీమొద్దీన్‌లు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి 9.30, టికెట్ గురించి, టివి9 60 గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణాచలం గిరి ప్రదక్షిణ గురించి, వికలాంగుల బస్‌పాస్‌లు, ఉచిత పాస్‌లు, వివాహాది కార్యక్రమాలకు అద్దె బస్సుల గురించి టి9 30, టివి9 60 టికెట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ యాదగిరి, శేరిపల్లి బందారం, సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, తెరాస నాయకులు పాల్గొన్నారు.

అలరించిన అక్షర పాఠశాల విద్యార్థుల నృత్యాలు

పోతరాజుల వేషధారణలో అదరగొట్టిన విద్యార్థులు

జగదేవ్‌పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ః పోతరాజులు అంటే తెలియని వారు లేరు. శివసత్తుల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చిన్న పిల్లలు మేము కూడా శివసత్తుల రూపంలో శివమెత్తగలం.. పోతరాజుల రూపంలో వీరతాండవం చేయగలమంటూ శనివారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో శివసత్తులు, పోతరాజుల నృత్యాలతో అలరించారు అక్షర పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు. మండల కేంద్రంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బోనాల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బాలేశం గౌడ్, స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ చంద్రమోహన్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ ఊరేగింపును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అక్షర పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు పలువురిని ఆకర్షించింది. విద్యార్థులు శివమెత్తగా పెద్దలు వారిని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా డప్పు కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల ఆటపాటలు రోడ్డుపై వెళ్లే వారిని ఆకట్టుకున్నాయి. ర్యాలీలో తరలించిన రేణుక ఎల్లమ్మ ప్రతిమ పోతరాజుల ప్రతిలు కూడా చాలా మంది చూపరులన ఆకట్టుకున్నాయి. ర్యాలీ పాఠశాల నుండి గాంధీ విగ్రహం వరకు, తిరిగి ఎల్లమ్మ గుడికి చేరుకొని ఎల్లమ్మ గుడి వద్ద బోనాలు సమర్పించి నైవేద్యం సమర్పించారు. అనంతరం పాఠశాలకు చేరుకొని బోనాల కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామస్వామి, ప్రిన్సిపల్ సంతోష జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ సుదర్శన్, ఉపాధ్యాయులు రేణుక, నిర్మల బాలమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ముఖ్య లక్ష్యం

పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య

NFL
JAGDEVPUR FARMERS PRODUCER CO
JAGDEVPUR
GSTIN
మంజీర, మైత్రీ & వసుంధర
మహిళల పరస్పర సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్.
23వ మహాసభ
సమావేశము

జగదేవ్‌పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ః మహిళలను చైతన్యపరిచి మహిళా సాధికారత సాధించే దిశగా వారిని ప్రోత్సహించడమే పీస్ సంస్థ లక్ష్యమని పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య అన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో పీస్ సంస్థ కార్యాలయ ఆవరణలో శనివారం మైత్రి, మంజీరా, వసుంధర మహిళా పరస్పర సహాయక సహకార సంఘాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయడంలో పీస్ సంస్థ ముందుందన్నారు. మహిళలకు అనేకసార్లు చిరుధాన్యాలపై, వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎవరు కూడా బాల్య వివాహాలు చేయకూడదన్నారు. మహిళలు చైతన్యం కావాలని అన్ని రంగాల్లో ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీస్ సంస్థ చైర్మన్ అరుణ, సిబ్బంది మహేష్, వినయ్, మాక్స్ సిబ్బంది శోభారాణి, పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

NFL
JAGDEVPUR FARMERS PRODUCER CO
JAGDEVPUR - SIDDIPET
GSTIN : 36EFAPS5422D1ZG
భూమి బలంగా ఉంటే రైతు ధనవంతుడే
మంజీర, మైత్రీ & వసుంధర
మహిళల పరస్పర సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్.
23వ మహాసభ
సమావేశము

హరితహారంతో రాష్ట్రంలో పచ్చదనం పెంపు

జిన్నారం ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటిన నాయకులు

గ్రామ పంచాయతి కార్యలయము -

జిన్నారం, ఆగస్టు 26, మనం న్యూస్ః దశాబ్ధి ఉత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, జిన్నారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ రాములు పాల్గొని కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమం భావి తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం యజ్ఞంలా భావించి నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, కళాశాల ప్రిన్సిపల్ నాగరాణి, లెక్చరర్లు, పాఠశాల ప్రిన్సిపల్ నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

KASALA BUCHI REDDY
CHAIRMAN

బాధ్యతలు స్వీకరించిన సిడిసి పాలకవర్గం

సిడిసి ఛైర్మన్‌గా కాసాల బుచ్చిరెడ్డి

సంగారెడ్డి, ఆగస్టు 26, మనం న్యూస్ః నూతనంగా నియామకమైన సంగారెడ్డి సిడిసి పాలకవర్గం సభ్యులు శనివారం షుగర్‌కేన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సిడిసి ఛైర్మన్‌గా కాసాల బుచ్చిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. సిడిసి డైరెక్టర్‌గా జైపాల్ నాయక్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్‌కు, డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సిడిసి ఛైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కేన్ కమీషనర రాజశేఖర్, సిఆర్ఐ రమణి, గణపతి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులోకి ప్రభుత్వ వైద్య సేవలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, ఆగస్టు 26, మనం న్యూస్ః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానాలు, సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ కాలనీ, సాయిరాం కాలనీలలో నూతనంగా నిర్మించతలపెట్టిన పిహెచ్‌సి సబ్ సెంటర్‌ల నిర్మాణ పనులకు ఆయ శంకుస్థాపన చేశారు. అనంతరం చక్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలో మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మణికంఠ హోమ్స్‌లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ నరసింహాగౌడ్, మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

NATIONAL DA
NATIONAL DALIT SUMMIT HYDERABAD

గజ్వేల్, ఆగస్టు 26, మనం న్యూస్ః దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న జాతీయ దళిత సమ్మిట్‌లో శంకర్ మాట్లాడారు. రాష్ట్రంలో భూ సంస్కరణలు, భూ పంపిణీ పథకాలు అమలు కావడం లేదన్నారు. పహానీలో అనుభవదారపు కాలాన్ని తొలగించి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. దళితుల అభివృద్ధికి నిధులు కేటాయించినా నిధులు ఖర్చు చేయడం లేదని, దళితబంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని, రైతుతబంధుకు లేని గొడవలు దళితబంధు పేరుతో దళితుల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గురుకుల విద్యాలయాల్లో కనీస వసతులు కరువయ్యాయన్నారు.

ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

దుబ్బాక, ఆగస్టు 26, మనం న్యూస్ః ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో దుబ్బాక ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించి ఎంఆర్ఓ జయంత్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని, కానీ వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 18 వేలు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 32 రకాల రిజిష్టర్‌లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాజిద్, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, భారతి, శ్యామల, శోభ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బ్లాక్‌బెల్టు సర్టిఫికేట్‌ల పంపిణీ

అందించిన హీరో సుమన్

ORGANISED BY
KARATE ACAD
INDIA
24
SEPTEMBER
Certificate

దుబ్బాక టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ః జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో దుబ్బాక విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఆర్ట్ ఆఫ్ డిఫెన్స్ అకాడమీ ఇండియా ఫౌండర్ అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. హైదరాబాద్‌లోని కేయం. గుప్త హోటల్‌లో దుబ్బాకకు చెందిన పది మంది విద్యార్థులకు ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా సర్టిఫికేట్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే కరాటే అభ్యసించడం ద్వారా స్వీయ రక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. నేటి కాలంలో ప్రతి మహిళ తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని హీరో సుమన్ అన్నారు. కరాటే ద్వారా శారీరక, మానసిక ధృఢత్వం లభిస్తుందన్నారు.

ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ

EARTH
cation Health

దుబ్బాక టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ః ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక మండలం తిమ్మాపూర్ ఎంపిపిఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు శనివారం ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఓ భాస్కర్, ఎంఈఓ ప్రభుదాస్ , సర్పంచ్ మంజుల బాల్‌నర్సా గౌడ్‌లు పాల్గొని ఎర్త్ ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. బ్యాగుల పంపిణీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు వెన్నెల, పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ముద్ర రాజు, ఆంజనేయులు, పిఈటి ప్రశాంత్, డ్యాన్స్ మాస్టర్ దేవానంద్ పాల్గొన్నారు.

వీక్లీ పరేడ్‌తో ఫిజికల్ ఫిట్‌నెస్

జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్/పాపన్నపేట, ఆగస్టు 26, మనం న్యూస్ః నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో తల మునకలై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం ద్వారా ఫిజికల్ ఫిట్‌నెస్ ఏర్పడుతుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. జిల్లా ఎస్‌పి పి. రోహిని ప్రియదర్శిని ఆదేశానుసారం జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో ఆర్ఐ అచ్చుతరావు నూతన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జిల్లాలోని సివిల్, ఆర్మ్‌డ్, రిజర్వ్ పోలీస్, హోంగార్డ్ సిబ్బందికి ఆర్మ్ డ్రిల్, ఫుట్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ ద్వారా సిబ్బందికి ఫిజికల్ ఫిట్‌నెస్‌తోపాటు సమయం దొరికినపుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం చాలా ముఖ్యమన్నారు. ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. ఇతర సమస్యలు ఏమైనా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే అవకాశం ఉందన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంభించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి మెదక్ జిల్లాకు, తెలంగాణ పోలీస శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ఫనీంద్ర, వర్టికల్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలకు గురి కావద్దు

దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ

దుబ్బాక టౌన్, ఆగస్టు 26, మనం న్యూస్ః ఎవరైనా అపరిచిత వ్యక్తులు దగ్గరకు వచ్చి అనుమానస్పదంగా ప్రవర్తించినట్లయితే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ అన్నారు. శనివారం దుబ్బాక మండలం రామక్కపేట బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ క్రైమ్‌లు, మైనర్ డ్రైవింగ్ వంటి అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి కాలంలో చాలా మంది సోషల్ మీడియా వేదికగా ఎన్నో మోసాలకు గురవుతున్నారని, వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్‌లకు గురి కాకుండా ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పవద్దని సూచించారు. మహిళలు, యువతులను ఎవరైనా వేధించినట్లయితే వెంటనే షీ టీమ్‌కు సమాచారం అందించాలన్నారు. అత్యవసరమైతే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉషాకిరణ్, పోలీస్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

రూ. 4016 పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ: మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

ASSISTI DISTRIBUTION CAMP FOR CWSN

మెదక్/పాపన్నపేట, ఆగస్టు 26, మనం న్యూస్ః దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేని పింఛన్‌ను తెలంగాణ రాష్ట్రం అందిస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మెదక్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష, ఏఎల్ఐఎంసిఓ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై 182 మంది దివ్యాంగులకు 256 ఉపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.1500 పింఛన్‌ను రూ. 4016కు పెంచుతూ ఇటీవల మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో దివ్యాంగులకు అందజేసినట్లు చెప్పారు. దివ్యాంగులు సదరం క్యాంప్‌లకు వెళ్లి సర్టిఫికేట్ పొంది ఉండాలని, 45 శాతం అంగవైకల్యం ఉన్న వారికి పెన్షన మంజూరు అవుతుందన్నారు. గతంలో సంగారెడ్డికి వెళ్లి సర్టిఫికేట్ పొందే వారని, కానీ ప్రస్తుతం మెదక్‌లోనే ఈ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సర్టిఫికేట్ పొంది ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, త్వరలోనే వారికి పింఛన్ మంజూరవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్, డిఈఓ రాధాకిషన్, ఎంఈఓ నీలకంఠం, సిడబ్ల్యూస్ఎన్ అధికారి సతీష ఏఎల్ఐఎంసిఓ ప్రతినిధులు సునీత, కైలాష్, ప్రధానోపాధ్యాయులు అంజా గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రాగి అశోక్ పాల్గొన్నారు.

ట్రస్మా ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

Telangana's No.1 Chain of Schools
KAKATIYA

సిద్దిపేట రూరల్, ఆగస్టు 26, మనం న్యూస్ః ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్లుగా అవార్డు అందుకున్న ఆయా పత్రికల జిల్లా ఫోటోగ్రాఫర్లను సిద్దిపేట జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉత్తమ ఫోటోగ్రాఫర్లు సతీష్ గౌడ్, బాబురావు, భాస్కర్‌రెడ్డిలను ట్రస్మా ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రఫీలో ఎన్నో త్యాగాలుంటాయని, ఒక్కోసారి ప్రాణాలను పణంగా పెట్టి ఫోటోలు తీసి సమాజానికి అందించాల్సి ఉంటుందన్నారు. ఈ రోజుల్లో ఫోటోలతో అన్ని ఆధారాలు లభ్యమవుతున్నాయని, నేటి మన స్మృతులను జీవతకాలం చెరిగిపోని జ్ఞాపకాలుగా మిగిల్చేవి ఫోటేలే అన్నారు. ఎన్నో ఉత్తమ ఫోటోలు తీసి రాష్ట్రంలోనే ఉత్తమ ఫోటోగ్రాఫర్లుగా ఎంపికైన వారందరికీ ట్రస్మా ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, కోశాధికారి భగవాన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, జిల్లా చీఫ్ అడ్వైజర్ హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

100 రోజులు....

144 గ్రామాలు

దుబ్బాక ఆత్మగౌరవమే ఎజెండాగా ‘చెరుకు’ పాదయాత్ర

ఆత్మీయ పలకరింపుతో ప్రజలతో మమేకమవుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక అభివృద్ధి నినాదంతో ముందుకు

తుది దశకు చేరిన గ్రామ కమిటీల ఎన్నిక

నేడు అక్బర్ పేట భూంపల్లి చౌరస్తాలో 100వ రోజు పాదయాత్ర

సమావేశానికి హాజరుకానున్న దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక/తొగుట, ఆగస్టు 26, మనం న్యూస్‌: దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రజల్లోకి వెళ్లి గతంలో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలనే ఉద్దేశ్యంతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆత్మ గౌరవ యాత్ర ప్రారంభించారు. సిద్దిపేట, గజ్వేల్‌తో సమానంగా దుబ్బాక నియోజక వర్గం అభివృద్ధి చెందడం లేదని, అభివృద్ధిలో వెనుకబడిన దుబ్బాక నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలబెట్టాలన్న నినాదంతో నియోజకవ ర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గత ఫిబ్రవరి 2వ తేదీన తొగుట మండలం పెద్దమాసంపల్లి గ్రామంలో చేపట్టిన ఇంటింటి పాదయాత్ర తొగుట, రాయపోల్, దౌల్తాబాద్, చేగుంట, నార్సింగి, మిరుదొడ్డి, దుబ్బాక మండలాల్లో మెజార్టీ గ్రామాలు కలుపుకొని 143 గ్రామాలు పూర్తి చేసుకొని నేడు 100వ రోజు



అక్బర్‌పేట భూంపల్లికి చేరుకోనుంది. చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన దుబ్బాక ఆత్మగౌరవ పాదయాత్ర 100వ రోజుకు చేరుకోనున్న సందర్భంగా ‘మనం’ అందిస్తున్న ప్రత్యేక కథనం.

-దుబ్బాక అభివృద్ధే నినాదంగా ముందుకు

సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి దుబ్బాక నియోజక వర్గంలో జరగడం లేదని, దుబ్బాకకు రావాల్సిన నిధులను సిద్దిపేట, గజ్వేల్‌కు తరలిస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దుబ్బాక నియోజకవర్గం (పూర్వ దొమ్మాట) అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేదని, నేడు నియోజకవర్గానికి ఏ అభివృద్ధి ఫలాలు వచ్చినా అవి సిద్దిపేట, గజ్వేల్‌కు తరలి వెళ్తున్నాయని, దుబ్బాక నియోజకవర్గంపై సీఎం కే సీఆర్, మంత్రి హరీష్‌రావులు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని, దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో తనను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానంటున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, తాను చేపట్టిన ఇంటింటి పాదయాత్రలో పై అంశాలన్నింటినీ ప్రజలకు తెలియజేస్తున్నారు.

-ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక అభివృద్ధి

గతంలో తన తండ్రి, మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి హయాంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, నియోజకవర్గంలో ఐదు మార్కెట్ కమిటీలు ఏర్పాటు, గోదాములు, సబ్ స్టేషన్‌లు , మోడల్ పాఠశాలలు, ప్రతి గ్రామానికి రోడ్ల నిర్మాణం, దుబ్బాకలో బస్ డిపో, మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాలలు, కూడవెల్లి వాగుపై చెక్ డ్యామ్‌లు, టిటిడి కళ్యాణ మండపాలు వంటి ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి తిరుగుతూ గ్రామ కూడళ్లలో సమావేశాలు ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న వివక్షను ప్రశ్నించాలని చైతన్యపరుస్తున్నారు.

ఆదరిస్తే దుబ్బాక అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏర్పాటైన బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అథమ స్థాయికి చేర్చిందని, తన తండ్రి, మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ప్రస్తుత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఈ ప్రాంతం నుండి రెండు మార్లు గెలిచిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని తీసుకురాలేకపోయారని, ఎంపిగా అభివృద్ధి చేయని కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఏం అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు. గత ఉప ఎన్నికల్లో బూటకపు హామీలతో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు నియోజకవర్గానికి కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారని, ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. ప్రశ్నించే గొంతు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి దుబ్బాక అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన తండ్రి ముత్యంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన చేసిన అభివృద్ధి పనులను స్ఫూర్తిగా తీసుకొని దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్‌కు ధీటుగా దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపాలనే లక్ష్యంతో ముందుకు సాగి, నియోజకవర్గ ప్రజలు ఆత్మగౌరవంతో నిలబడే రోజులు తెస్తానని హామీ ఇచ్చారు.

-100వ రోజు సభకు దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర నేటితో వంద రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అక్బర్‌పేట భూంపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా, రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.